నెలజీతం

12-92

శ్రీ జంపన



ప్రకాశకులు:
మొనిబిల్లి నూకరాజు అండు సన్సు
బుక్సెల్లర్సు ఇంటిపేట, బెజవాడ.

నెలజీతం

శ్రీ జంపన చంద్రశేఖరరావు

ఎం. ఏ., బి. ఇడి.

[illegible]

ప్రథమముద్రణ
కా. 1000 లు.

మూల్యం:
అర్ధరూపాయి.

శ్రీనివాసప్రెస్,
రాజమండ్రి.

౧

జీవితం చాలా విచిత్రమయింది. తుపానుగాడ్పుల్లో చీలిపోతుం దొకోసారి. సుడిగుండాల్లో తిరుగుపోతుందింకోసారి. చల్లని వెన్నెట్లో, పూలపాన్పుపై, వీణానినాదంలో, మధురస్వప్నంలో మునిగి తేలుతుంది మరోసారి. దీనియదార్థం తెలిసికుంటం చాలాకష్టం.

మానవులు గొప్పవారవడం తేలికే; మంచివారవడం కష్టం నలుగురిచే 'ఓహోహో' అనిపించుకోవచ్చు; కాని ఆనుతులకు తగినట్లు జీవితాలను గడపడం కష్టం.

ఏసంస్థలోనైనా పనిచేసే కూలివాడు (వర్కరు) ప్రజలనునడిపే మహానాయకుడూ (లీడర్) తప్ప మధ్యస్తంగా పేరుసంపాదించే మహారథుల్లో పవిత్రత తక్కువే. కూలివానికున్న నిర్మలత్వం, హృదయ పావిత్ర్యం, ధర్మనిర్వహణం— పేపర్లలో పేర్లు వేయించుకొనే 'డబ్బిడ్డ నాగన్నలైన' నాయకులకుండదు.

యుద్ధంలో దేశభక్తికై చచ్చిన లక్షోపలక్షలగు సిపాయిలకు సమాధులైనా ఉండవు. కాని యుద్ధంలో చావక, చావడానికి వీలులేక బ్రతికున్న నాయకులకు పూలహారాలు; కనకాభిషేకాలు; వి[illegible]పత్రాలు.

గుడికట్టించిన యజమానుని, గుడిలో దేవుణ్ణి, దేవుడిముందున్న పూజారినీ స్మరిస్తాం; పూజిస్తాం; గౌరవిస్తాం కాని— గుడికట్టిన కూలీలెవరని ఎప్పుడైనా అడుగుతామా? అడిగితే జవాబొస్తుందా?

పండినపంట పంపకాలద్వారా— (రేషనింగ్ ద్వారా) ప్రతియింటికీ అందచేసే కలక్టరు, తాసిల్దారులకు భక్తితో, భయంతో, గడగడ వణకుతూ వంగివంగి సలాములు చేస్తాం; కాని— పంటకుకాత

ణమై, పగలనక రేయనక చెమటూడ్చి కష్టించే కర్షకుల కెవరైనా నమస్కులర్పిస్తున్నారా?

ఏమిటీ ఘోరం!

ఎక్కడుందీ న్యాయం?

♦ ♦ ♦ ♦

అది ఒక పూరిపాక.

[illegible]

చూ[illegible]ల్లోనే— అక్కడనుంచీ ఆకు తోడి [illegible]— సగాన్ని పడినె త్తిమీదకొస్తే ఎక్కడికీ పోదు. అయిల్లోనే కబుర్లుచెబుతూ, నిప్పులు చెరుగుతూ, కూర్చుంటాడతి పేర్మితో; అనుకుంటాడతి ఆనందంతో.

ఆయింటికి నాయకుడు నాగన్న. నాయకురాలు సుబ్బమ్మ. వాళ్ళకు ముగ్గురు పిల్లలు. రత్నాల్లాగుంటారు. పెద్దపిల్లకు పద్దెనిమిదేళ్లు, రెండోపిల్లకు ఎనిమిదేళ్లు, మూడోఅబ్బాయికి మూడేళ్లు.

సంసారం నిర్వహించడంలో సుబ్బమ్మకంటే తెలివిగలవాళ్ళా వీధులోలేరని పేరు.' ఆమె సౌందర్యవతే కాకుండా సుగుణవతి కూడాను. ఇంతకూ నాగన్న అదృష్టం' అని ఒకడంటే 'ఏంఅదృష్టం మునిసిపాలిటీలో 28 రూపాయల జీతమేగా. ఈకరువురోజుల్లో ఎలా చాలుతుంది? ఏమిటో వెధవపేదకాలం; పిదప సంసారం' అంటాడు మరొకడు.

♦ ♦ ♦

ఆరోజు సంక్రాంతి పండుగ.

భాగ్యవంతులకు పండుగ ఆనందదాయకం కాకపోయినా, పేద వారికి మాత్రం ఆనందదాయకమే. ఆరోజు ఎంత పేదవాళ్లైనా కళ్లా

రాస్నానంచేసి, కొత్తబట్టలుకట్టుకొని, పిండివంటలు చేసుకొనితింటారు ఆనందంగా హరికథలకు వెళతారు. సినిమాలకు వెళతారు. నాటకాలకు వెళతారు. అంతా ఖిలాసా, హుషారు, ముసలిమొగుడుకూడ ఆరోజున మీసాలకు రంగువేసి, యౌవనం తాండవింప చేస్తాడు కన్నుల్లో– లోకంఅంతా కలకల నవ్వుకుంటూ ఉంటుంది.

కాని మననాగన్నకు మాత్రం ఆరోజు ఆనందంగా ఎందుకో లేదు. ఎందుకేమిటి? దారిద్ర్యం వేయిచేతులతో నాగన్నను ఆహుతిచేస్తుంటే ఆనందం ఎలా కలుగుతుంది పాపం?

పెద్దకుమార్తె చిరిగినబట్టలు కట్టుకొని తండ్రిదగ్గరకొచ్చి నిలబడింది. అడగాలనుకున్న కొత్తబట్టలు అడగలేకపోయింది. గ్రహించాడది నాగన్న.

"ఏంపెద్దమ్మాయ్! ఇలా గొచ్చావ్

"ఏమీ లేదు'

"నాకు తెలీదనుకున్నావా? నీవెందుకు వచ్చావో నాకు తెలుసు'

'తెలిస్తే అడగడం ఎందుకు?'

'నీనోట విందామని'

'ఏంలేదు నాన్నా! పక్కింటి సుందరమ్మ, వెనకవీధి నాగమణి ప్రసూన, కృష్ణవేణి, జయమ్మ అంతా కొత్తబట్టలు వేసుకున్నారు.

"అయితే."

"ఏందుకన్నానాన్నా! అందుకని'

'నీకూడా కావాలంటావ్? అంతేనా?"

పెద్దమ్మాయి తలవంచుకొని నిలబడింది.

'పెద్దమ్మాయ్! వాళ్ళంతా గొప్పవాళ్లు. పూర్వజన్మలోపుణ్యం చేసుకున్నారు. మనకేక్కడనుంచి వస్తుంది?'

'మనం పుణ్యంచేసుకోలేదు?'

"లేదు."

'పాపం చేసుకున్నామా?

"చేసుకోబట్టె పేదవాళ్ళమై పుట్టాం.

"పేదవాళ్ళంగానే చావాలా!

'తప్పక"

"అయితే మనకంటే పేదగాఉండే గౌరయ్య బియ్యపుకొట్టు పెట్టి, క్రిమీనా పెద్దవాడై, మిల్లుకొని ఇపుడు లక్షలాదిగా సంపాదించాడే- అప్పుడతని పూర్వజన్మపాపమేమయింది? పుణ్యంగా మారి పోయిందా?"

'ఏమిటోనమ్మ..."

'నాన్నా! పేదతనం, గొప్పతనం, పూర్వజన్మ పాప పుణ్యాల వల్లనిర్ణయింప బడవు."

'దేనివల్ల నిర్ణయింప బడతాయి?"

'మన తెలివి తేటలననుసరించి నిర్ణయింపబడతాయ్. దాస్యానికి అలవాటుపడిన జీవితం, స్వాతంత్ర్యం పొందాలని ప్రయత్నించదు. అలాగే పూర్వజన్మ పుణ్యపాపాలపై ఆధారపడేవారు ఈజన్మలో ఏపనీ చేయలేక వ్యర్థజీవులౌతారు.'

"అవునమ్మా! అవును. చిన్నదానవయినా చక్కగా చెప్పావ్'

నాగన్న ఆలోచనల్లో పడ్డాడు. 'ఈకలిమిలేములకు కారణం ఏమిటి? శాసనత్వమా? స్వార్థమానవుల కల్పితమా? అనుకుంటూ కూర్చున్నాడు.

అంతలో బట్టలకని పేచీపెట్టే రెండోఅమ్మాయిని ఓదార్చలేక 'పుట్టగానే చావపోయావా? శనివిరగడైపోయేది" అని విసుక్కుంటూ సుబ్బమ్మ రెండు వడ్డించింది. దాంతో పండగపూటా ఏడుపులు. అక్క

ఏడుస్తుందికదా అని తమ్ముడు ఏడుపు. వాళ్ళలాఏడుస్తూంటే నాగన్న కడుపు తరుక్కుపోతూంది. పెద్దమ్మాయి ఒకమూలకువెళ్ళి కూర్చుంది.

అంతలో పక్కింటి 'గోపాళ్వరి'పిల్లలు స్నానాలుచేసి కొత్తపట్టు బట్టలు వేసుకొని నవ్వుతూ "లక్ష్మీ! లక్ష్మీ!" అని సాగతీసుకుంటూ వచ్చారు— మాగొప్పతనం అంతా చూడండన్నట్లు.

నాగన్న వాళ్ళనిచూచి మరింత మరింత కృంగిపోయాడు. పస్తైన వాళ్ళు ఏడ్చేవాళ్ళని చూచి అదేవేళ్ళకం ఏడ్చిపోయారు. వాళ్ళువెళ్ళగానే వీళ్ళు మరింత ఏడ్వడం ప్రారంభించారు. దానితో సుబ్బమ్మ రెండోకూతురైన పార్వతిని వళ్ళువాచేటట్లు, వళ్ళు తెలియకుండా కొట్టేసింది. పార్వతి గుక్కపట్టి ఏడుస్తూంది. కుర్రాడు వెంకటేశులు అక్క ఎందుకేడుస్తుందో తెలియక వెక్కి వెక్కి ఏడ్వడం ప్రారంభించాడు. ఆఏడుపులన్నీ నాగన్నగుండెలో భోగిమంటల్లా మండిపోతున్నాయ్; బాకుల్లా చీల్చివేస్తున్నాయ్.

'పార్వతీ! ఊరుకోతల్లీ. ఊరుకో. రా! బాబు! రా! అమ్మని కొడదాం. రా!" అంటూ ఇద్దరినీ చెరొకచంకలో ఎత్తుకొని సావిట్లోకి వెళ్ళాడు. కాని వాళ్ళేంతమాత్రం ఏడుపు ఆపలేదు.

అంతలో సుబ్బమ్మవచ్చింది.

"ఎందుకే సుబ్బా! పండుగపూటా కొట్టావ్?"

"కొడతానా చీలుస్తానా!"

"ఏంచేశారని?"

"కొత్తబట్టలు కావాలంటే ఎక్కడనుంచీ వస్తాయ్ చెప్పండి. అడగొద్దంటే ఊరుకోరు. ఊఁ ఏడుపు."

"కొత్తబట్టలడగడం వాళ్ళతప్పా సుబ్బా!'

'లేనప్పుడడగడం తప్పా, తప్పన్నారా?'

"సుబ్బా! ఊర్లోపిల్లలంతా కొత్తబట్టలు కట్టుకొని కలకల్లాడుతూంటే మనపిల్లలకూ కూడా అలాబట్టలు కట్టుకోవాలని ఉండడం తప్పా?"

'వాళ్ళకూ మనకూ పోలికెక్కడుందండీ! మన "నెలజీతం" వాళ్ళకొకరోజు సంపాదన. వాళ్ళుబట్టలు కట్టారని బట్టలడుగుతున్నారు. పిండివంటలు చేసుకున్నారని పిండివంటలూ అడుగుతారా?'

"అడిగితే తప్పా ?"

"లేనివి అడుగుతే తప్పుకాదండీ! ఎక్కడనుంచి తెస్తాం"

"సుబ్బా! కట్టుబట్టకు, తినే తిండికి అడగడం తప్పా? పిల్ల కనీసపు హక్కులుకూడా తీర్చలేని మనది తప్పుకాని వారిదితప్పా?"

"మనం ఏంచేస్తాం ?"

'దరిద్రదేశానికి మరికొందరు దరిద్రులను పుట్టిస్తున్నాం.'

"పిల్లల పుట్టించడం, గిట్టించడం మనలో ఏముందండీ, అంతా భగవత్ కృప.

ఆమాట వినగానే లక్ష్మి మండిపడింది.

"అమ్మా! నీరు పోయలేని దేముడు నారు పోయడం ఎందుకు? ఆకలి మంటలకుఎండిపోయే నారుపై కన్నీరైనా కార్చలేని దేముడు ఉంటేనేం పోతేనేం...... మనం అందరిలా కార్లెక్కి తిరగాలనడంలేదు. మేడలు కావాలనడంలేదు. బంగారపు నగలు కావాలనడం లేదు. పట్టుబట్టలు కావాలనడంలేదు. కాని మానవులకు ముఖ్యావసరాలైన బట్ట-తిండి-ఇల్లు కోరడం తప్పా? పాపమా?" అని బాధతో అడిగింది.

'లక్ష్మి! డబ్బులేందే ఏంచేస్తాం ?'

"సంపాదించాలమ్మా!"

"సంపాదిస్తున్నారు కదూ 28 రూపాయలు."

"సంపాదన కుటుంబానికి చాలనప్పుడు, చేసేపని మాని మరొక పని చెయ్యాలి."

'ఏంపని ఉంది లక్ష్మి!'

'లక్షలాదిగా, ప్రజలంతా తిండిలేక చస్తున్నారా? తెలివి తేటలుండాలి. ఏ పని అయినా ధర్మంగా చేస్తే గౌరవం ఉంటుందని గ్రహించాలి. పనిలో నీచత్వం లేదు. ఏపని అయినా అధర్మంగా చేస్తే దానిలో నీచత్వం ఉంది;

"ఏమిటో లక్ష్మి! కడుపు నిండా రెండుపూటలైనా తినడానికి చాలినంత 'నెలజీతం' ఇవ్వలేని దేశం మన దేశం తప్ప ఇంకే దేశం సృష్టిలో లేదనుకుంటా."

"లేదనే అంతా అంటున్నారు. నిజానికి మన దేశంకంటే గొప్ప దేశం ప్రపంచంలో లేదు; కాని మన ప్రజలకంటే పేద ప్రజలీ సృష్టిలో లేరు. మన తల్లి రత్నగర్భ; బిడ్డలు పకీరులు. మనకూ ఉన్నాయ్ బంగారపు గనులు; ఆ గనుల్లో పనిచేసే కూలీల కడుపులైనా నింపలేకుండా......అమ్మా! ప్రజలు పంటలు పండిస్తున్నారు; పండించే ప్రజలే పంట తినడానికి నోచుకోలేదు. పాలను తీస్తున్నారు ముంతల కొలది; పావుసేరు పాలుకూడా తాగలేపోతున్నారు.

ఎందుచేతంటావ్? కేవలం పరదాశ్యంచేత...

"ఎంతకాలం ఇలా ఇతరుల సేవ చేయడం? ఎంతకాలం ఈ సేవలో ఇలా చావడం?

"మన శక్తులను మనం గుర్తించుకొనే వరకు. మాలో ప్రవహించేది చురుకునెత్తురు కాని పిరికి బురద కాదని గ్రహించేవరకు... మనలో మూల్గుతున్న పిరికి చలిజ్వరంపై వేసిన ముసుగుతీసేవరకు... మనం మేక పిల్లలం కాం; సింహపు పిల్లలం అని భావించేవరకు.

అంతవరకూ ఈసరదాస్యపీడనం పోదు, అంతవరకూ ఈ పేదల కన్నీటి కాళ్ళలకు ఆనకట్టలు కట్టబడవు. అంతవరకూ ఈ కుల మత భేదాలు నశించవు. అంతవరకూ ఈ కలిమిలేములు రూపుమాయవు"

లక్ష్మి మాటలన్నీ విన్న సుబ్బమ్మ ఆశ్చర్యంపోతూ నిజమేనే లక్ష్మీ! నిజమే! అని అఖరి అబ్బాయినెత్తుకొని వంటింటిలోకి వెళ్ళి పోయింది.

నాగన్న ఆనంద బాష్పాలు తుడుచుకుంటూ "లక్ష్మి! ఎంత విజ్ఞానివమ్మా! పూర్వజన్మలో ఎంత పుణ్యం చేసుకున్నానో! అంటుంటే "ఏం పుణ్యమోలెండి" అని పాపాయినెత్తుకొని వెళ్ళిపోయింది.

నాగన్న లోకం గొడవల్లో పడి, తన దారిద్ర్య పిశాచాన్ని తలుచుకుంటూ కూలబడ్డాడు.

౨

అది మున్సిపల్ ఆఫీసు.

పొద్దుటనుంచీ సాయంకాలం వరకూ రెక్కలు ముక్కలయ్యేటట్లు పనిచేస్తేనేగాని డొక్క నిండదు. నాగన్న వంటివారు ఎవరేది చెబితే అది చెయ్యాలి. చెయ్యకపోతే నోటికీ కూటికీ దూరం అయినట్లే.

నాగన్న ఆఫీసులో పనిచేస్తున్నాడు. చైర్మన్‌గారు పిలిచారు. ఎలా?

"అరేయ్! నాగన్నా!

బాబు!

భయభక్తులతో చేతులుకట్టుకొని చైర్మన్ ముందు నిలబడ్డాడు. ఆయన పిలుపుకూ ఈయన జవాబుకూ మధ్య ఎంత తారతమ్యం ఉందో చూచారా? ఇద్దరూ ఒకే మానవజాతికి సంబంధించినా, ఒకడు యజమాని, రెండవ వాడు సేవకుడూ అనుకునే సరికల్లా, ప్రవర్తనలో ఎంత భేదం వచ్చిందో చూడండి. చైర్మన్ గారి ఆజ్ఞలు చూడండీ ఎలాగున్నాయో!

"నాగన్నా! కార్లో బయట అమ్మాయి కూర్చుంది. అడుకుంటుందో లేదో చూచిరా!"

నాగన్న చూచి వచ్చాడు.

"ఏం? ఆడుకుంటుందా?"

చిత్తం.

"అయితే అలా ఎత్తుకొని కాసేపు తిప్పి, మిఠాయికొట్టుకు తీసుకువెళ్ళి ఏమైనా ఈ పావలాపెట్టి కొనిపెట్టు."

"చిత్తం బాబూ."

నాగన్న పావలా తీసుకొని అమ్మాయి దగ్గరకు వెళుతున్నాడు. మళ్ళీ వెంటనే పిలిచాడు చైర్మన్.

"ఏం బాబయ్యా!"

"ఒక సిజర్ సిగిరెట్టు పెట్టి పట్టుకురా!

'అలాగేనండి'

నాగన్న అతివినయ విధేయతలతో చెప్పిన పనల్లా చేశాడు. చైర్మన్‌గారు ఆఫీసునుంచి వెళ్ళిపోయారు.

"అమ్మయ్య!" అని కూర్చుని ఒకగోడకు చేరబడ్డాడు. అది చూచాడు కమీషనర్.

"నాగన్నా!"

"బాబు!"

"ఏరా! ఎప్పుడూ కూర్చుంటమే."

"లేదండి బాబయ్యా."

"లేదేమిటి నీముఖం. కూర్చుని కునిపాట్లు పడ్డం నేను చూడ్డంలేదూ?"

కూర్చున్నాను కాని కునిపాట్లు పడ్డంలేదండి.

"అయితే నేను అబద్ధం ఆడానంటావ్ ?"

"అనలేదండి. నేనే ఆడేనేమో !"

"ఆడానంటావేమిటి ? వెధవ వేషాలూ నీవూను. ఆడుతూ...'

తప్పేనండి.

"తప్పా! తప్పన్నరా! పీపి చిట్లకొట్టి ఆఫీసునుంచీ డిస్మిస్ చేసేవాళ్ళు లేక."

"పిల్లలు కలవాడ్ని. తప్పు క్షమించాలి. ఇంక కూర్చోను."

'ఇంతకూ నీకు ఆఫీసుపనికంటే పయి పనులెక్కువైపోయాయన్ మాట.'

'ఏపయి పనీ చెయ్యలేదండీ..."

'లేదే...'

"లేదు."

ఆ గర్జనకు నాగన్న వణికిపోయాడు. జ్ఞాపకం వచ్చింది చైర్మన్ గారి పనిచేసినట్లు.

"ఆఁ జ్ఞాపకం వచ్చిందండి. చైర్మన్ బాబుగారు..."

"బాబుగారూ ? ఎవరికిరా ?"

'మాకేనండి...'

'బాబుగారట...బాబుగారు...'

కమీషనర్ ఏదో తిట్టుకుంటూ తన గదిలోకి వెళ్ళిపోయాడు. ఇంతకూ నాగన్న ఒక నిమిషం కూర్చుంటే, లేవతీసి చెప్పిన పనేమిటి ? ఏమీలేదు. నాలుగూ తిట్టి పోవడం. అతడు పడి ఉండడం. అంతేగా.

చైర్మన్‌గారు చెప్పింది చేస్తే కమీషనర్ గారికి కోపం. కమీషనర్ మహాశయుడు చెప్పిందిచేస్తే చైర్మన్ గారికి కోపం. ఇద్దరు చెప్పిందిచేస్తూ ఆఫీసుపని మానేస్తే మేనేజరుగారికి కోపం. ఎవరికి కోపం వచ్చినా మాట్లాడితే 'డిస్‌మిస్' చేస్తానని దబాయిస్తారే నాగన్నను. దీనితో నాగన్న హడలిపోతాడు. నీటిని విడచిన చేపలా కొట్టుకుపోతాడు.

ఏమనే ?

బ్రదుకు దెరువుకు. అంతేగా !

♦ ♦ ♦ ♦ ♦

నాగన్న తన సంసారస్థితిని తలుచుకుంటూ, కన్నీళ్ళు లోలోనే రాల్చుకుంటూ, తన దరిద్ర అభాగ్య జీవితాన్ని స్మరించుకుంటూ, నిలబడి ఉన్నాడు—కార్యం ఏమి జరుగుతుందేమోనని.

అంతలో మేనేజరు స్వామిరాఘవన్ వచ్చాడు.

"ఏయ్ ! నాగన్నా ?"

'బాబు !'

"ఏమోయ్ ! అలా నిలబడి నిద్రపోకపోతే కూర్చుని కునిపాట్లు పడరాదూ ?

"కమీషనర్‌గారు కూర్చోవద్దన్నారండి."

"పొద్దుటనుంచీ సాయంకాలం వరకూ కూర్చోకుండా నిలబడితే కాళ్ళు వాచి పోవూ ?"

"వాచిపోతాయండి"

"మరెందుకు నిలబడతావ్ ?"

"యజమాని ఆజ్ఞ. కాళ్ళువాచినా, ప్రాణం పోయినా యజమాని చెప్పినట్లు చేయడమేకదూ సేవకుని ధర్మం."

"ఊఁ : ఏడిశావుకాని...ఒక కప్పు కాఫీ, ఒక స్వీట్, ఒక హాటు పట్టుకురా. నీవో కప్పు తాగులే."

మేనేజరు డబ్బులిచ్చాడు. నాగన్న తానో కప్పు కాఫీ త్రాగి, మేనేజరుకు కావలసినవి మేనేజరుకు తీసుకువెళ్ళాడు.

ఆ కాఫీతో నరాలకు కాస్త నూతన శక్తి వచ్చినట్లయింది. దానితో కమీషనర్ గారి గది దగ్గరకు వెళ్ళి స్థంబంలా నిలబడ్డాడు.

కమీషనర్ బయటకొచ్చి చూచాడు. చాలా కోపంవచ్చింది!

"నాగన్నా! అలా రాతి స్థంబంలా నిలబడకపోతే అమూల కానేవు చతికిలపడి చావకపోయావ్ ?"

"తమరు కూర్చోవద్దన్నారు కదండీ ?"

"ఇందాక."

"ఇప్పుడు కూర్చోమంటూరా ?"

"ఏదో ఏమద్దువుగా: ఇలారా ?

"చిత్తం."

కూర్చున్న తప్పు. నుంచున్న తప్పు—ఇదెక్కడి ప్రభుత్వంరా బాబు అనుకుంటూ [illegible] వెళ్ళాడు.

నాగన్నా! అక్కడకు వెళ్ళావా ?"

"ఎక్కడికండీ"

"అక్కడికేనోయ్'

"ఓహో! అమ్మగారింటికా?"

"కాదోయ్."

"అదేలెండి. కొత్తమ్మగారింటికా?"

"ఊఁ'

'వెళ్ళమని మీరు చెప్పలేదే"

"నేను చెప్పాలా?"

"ఇకనుంచి మీరు చెప్పకుండానే వెళతాలెండి"

"వెళ్ళి— ఈర్యాపాయిటీసుకు వెళ్ళి మిఠాయి మంచిదికొని తీసు

కు వెళ్లి నేనిమ్మన్నానని ఇవ్వు."

"చిత్తం"

'త్వరగా వెళ్ళాలిసుమా!'

"అలాగేనండి."

నాగన్న బయలుదేరాడు. ఎక్కడకు? కమీషనరుగారి ఉంపుడుకత్తె దగ్గరకు.

వెళుతున్నాడు. వెళుతున్నాడు. ఉంపుడుకత్తె సరోజని ఇంటి దగ్గరకు వెళ్ళాడు. ఇంట్లోకివెళ్ళడానికి తనమనను అంగీకరించలేదు. రెండు నిమిషాలు నిర్జీవ ప్రతిమలా ఆరోడ్డుమీదే నిలబడిపోయాడు.

"యజమానుల ముండలకు మిఠాయిపొట్లాలు, చీట్లూ అందించేటందుకా నేను నౌకరీచేస్తున్నది? ఈనెల జీతం అందుకా నాకిచ్చేది! ఏపనిచెబితే ఆపనిచేస్తూ, మానాభిమానాలను మంటగలిపి, హీనాతి హీనమైన జీవితం అనుభవిస్తూ, ఏదో [illegible] ఇలా జీవిస్తున్నంతకాలా బ్రతికడం? ఎంతకాలం ఈ బానిసత్వం మానాభిమానాల్ని త్యాగం చేయడం?... ఛీ. ఛీ. నేనిక్కడ పని [illegible] చెప్పినట్లు బ్రతకాలంటే ఎన్నిపనులులేవు? ఎన్ని మార్గాలులేవు. నీచమైన ఈబ్రతుకు బ్రతికేదానికంటే నాభార్యా బిడ్డలతో సహా విషం తీసుకు చావరాదూ?' అనుకుంటూ సరోజని ఇంటికి వెళ్ళకుండా వెనక్కు తిరిగాడు.

బయలుదేరాడు.

ఎక్కడకు వెళతాడు?

ఎంతదూరం వెళతాడు?

చేస్తూన్నపని మానేస్తే మళ్ళీ ఏపని దొరుకుతుంది? ఒక్కనిమిషం ఆగాడు.

'అమ్మో! ఈపనిపోతే, పిల్లాజెల్లా ఏమౌతారు? ఎలా పోషించడం? నాకోపం ఎవరిమీద చూపుతాను? నావంటి కూలివాడికి కోపు

మం ఏమిటి? ఇప్పుడు పనిమానేసి ఏంచెయ్యను? తాపీపని వచ్చునా? వడ్రంగిపని వచ్చునా? ఈపంతాలు లాభంలేదు. వెళ్లాలి. లేకపోతే సంసారం గడుస్తుందా!' అనుకుంటూ మళ్ళీ సరోజని ఇంటికి తలవంచుకొని తారాజువ్వలా వెళ్లిపోయాడు.

పిలవకుండా లోపలకు స్వతంత్రముగా వెళ్ళి, దగ్గరకు జేరవేసి వున్న గదితలుపులు "అమ్మగారూ!' అనితోశాడు.

ఇంకేముంది?

అతని కన్నులు చెదిరిపోయాయి.

ఆ అమ్మగారు మరో అయ్యగారి కౌగిటవలపు చిలికిస్తున్నారు. అతడు నిర్ఘాంతపోయిచూచాడు. అలాగే నిలబడిపోయాడు.

నాగన్ననుచూచిన సరోజని కోపం ఆపుకోలేకపోయింది. ఆమె ప్రేమపాత్రభగ్నం అయినంత బాధకలిగింది. కమీషనరుగారు రావడానికి వీలులేని కాలంకదా అని విశృంఖలవృత్తి వ్యభిచరిస్తున్న ఆ నల్లత్రాచు తోకపై నిలబడి, పడగవిప్పి నాగన్నపై బుసకొట్టింది.

నాగన్న గజగజలాడిపోయాడు.

ఆమె ఇలా గర్జించింది.

'ఏం నాగన్నా! కేకేయనవసరంలేదూ?''

"మీరిలా ఉంటారని తెలిస్తే కేకేయకుండావుంటానా అమ్మగారూ'

కేకవేయకుండా తలుపుతోసే స్వతంత్రం నీకెవ్వరిచ్చారు?'

"స్వతంత్రం ఒకరిచ్చేదికాదు; ఎవరిమట్టుకు వారు పుచ్చుకొనేదే.'

"ఏమిటోయ్ మహాపొగరెక్కి మాట్లాడుతున్నావ్?''

'ఇటువంటి ఏపాపపుపనులూ చేయక, కష్టించి బ్రతికే మాకు కాక పొగరెవరికుంటుందమ్మా!''

"అట్టే మాట్లాడకు. లెంపవగుల్తుంది'

"లెంపవగుల్తుందని మాట్లాడకుండా ఉండగలమా!"

"ఛప్. మాటలాడక."

ఆమె నాగన్నమీదకురికి రెండు లెంపకాయలు కొట్టింది. అతడేమీ మాటలాడలేదు. ఆమెవంక తీవ్రంగా చూస్తూ అలాగే కొయ్యబారి నిలబడిపోయాడు.

అంతలో సరోజినీ ప్రియుడు నాగన్న జుట్టు పట్టుకొని మరో రెండు లెంపకాయలు తీవ్రంగా కొట్టాడు.

దాని నాగన్న ఏమీ మాట్లాడలేదు. అతని సత్యాగ్రహం, ఆత్మనిగ్రహం చూచి హడలిపోయింది సరోజిని.

"నాగన్నా! అయ్యగారికి మాసంగతి చెబుతావా?'

"అడిగితే చెప్పకపోతే అసత్య దోషానికి పాలుపోనా?'

"నీముఖానికి సత్యంకూడానూ?'

"అమ్మా! ప్రపంచంలో సత్యం, అహింసా మొదలగు మహాధర్మాలుంటే మావంటి కూలీలవద్దరే ఉంటాయి కాని, మీవంటి కాముకుల దగ్గరెలాగుంటాయమ్మా!"

"ఏడిశావ్ కాని ఈసంగతి అయ్యగారితో చెబితే ఏంచేస్తానో తెలుసా?'

"చెప్పందే ఎలా తెలుస్తుంది!"

'నీతలను నీమొండెంనుంచి వేరుచేయిస్తా, నీప్రాణాలు తీయించి పాతిపెట్టిస్తా.'

'ఇంతే కదా! దానివల్ల నాకు ఉపకారమేగాని అపకారం చేయలేరు. ప్రాణాలు తీయించి ఈసంసారబాధ తొలగిస్తారు. పాతిపెట్టించి మాకర్మకర్ములు తప్పిస్తారు"

'అయితే నామాట వినవా!"

'అమ్మా! నన్ను చంపించగలరు; నావంటివారిని పదిమందిని చంపించగలరు; అంతేగాని ఈలోకాలలోకాలను పాలించే సత్యాన్ని చంపి చలేరు. నాశరీరాన్ని మట్టిలో పూడ్చించగలరు;కానీమిమ్మల్నీ, నన్నూ, ఈయావత్ సృష్టినీ పాలించే ధర్మాన్ని ఏగోతిలోనూ పాతించలేరు.

తల్లీ! ఒక్కమాట. లోకంలో ఎక్కడైనాగా అపజయం అధర్మానికే కాని ధర్మానికి కాదు; అసత్యానికేగాని సత్యానికి కాదు: హింసకేగాని అహింసకు కాదు; బానిసత్వానికేగాని స్వాతంత్ర్యానికి కాదు; కాముకత్వానికేగాని ఆత్మబలానికికాదు...

అందుచేతే అకారణంగా, అన్యాయంగా, అక్రమంగా: అమానుషంగా ఆడది కొడితే మగవాడ్ని భరించాను. శక్తిలేక కాదు అహింస- గాంధీజీ చెప్పినట్లు- శక్తిగలవారికే; అశక్తులకు కాదు. అలా కాకపోతే మీఇద్దర్నీ ఒక్కవేటులో నలిపి పిప్పి చేయుగలను సెత్తుటి బొట్లు- నోటివెంటరాల్పించగలను.

కానీ అట్టి పశుబలం మానవులం ఉపయోగించరాదనే ఊరుకున్నాను. మానవులు కావలసింది పశువులుకాదు; దేవతలు. మనకు కావలసింది పశుత్వంకాదు; దైవత్వం, కామంకాదు; ప్రేమ.

అమ్మా! మీరు- మీవాళ్ళు(ఉంపుడుకాండ్రు) అంతా కలసి ఏమీ చెయ్యలేరు. నాకున్నా ఆత్మబలం, దైవబలముందు మీ పశుబలం ఏమీ పనిచేయలేదులే తల్లీ!' అంటూ శాంతమూర్తి ఇల్లుదాటి వెళ్ళిపోయాడు.

నాగన్నను ఆయింట్లో, అక్కడే- అపుడే చంపించి పాతించా అనుకుంది సరోజని, కాని అతనిఆత్మశక్తి ముందు నిలుపలేకపోయింది.

♦ ♦ ♦

నాగన్న తిన్నగా ఆఫీసుకువెళ్ళి ఒకమూల కూర్చున్నాడు-

లోకం గుండెలో పట్టిన పాకుడు ఏ భగవానుని కరుణాదృష్టితో కడగ బడుతుందా అని ఆలోజిస్తూ.

అంతలో అక్కడ 'సరోజని ఇంటికి వెళ్ళిన వెధవ ఇంకా రా లేదే' అని కమీషనరు ప్రభువు కారాలూ మిరియాలు నూరుతున్నాడు.

ఎవరో నాగన్న వచ్చాడని చెబితే లోపలకు రమ్మన్నాడు. నాగన్న వెళ్లేడు కమీషనర్ కళ్ళెదుర్గా నిలుచుందు నాగన్న చెక్కిళ్ళవయి వేళ్ళమచ్చలు కనబడ్డాయ్.

కమీషనర్ ఆశ్చర్యపోయాడు.

"నాగన్నా! లెంపలలా వాచి కందిపోయాయ్.

ఎవరు కొట్టారు?'

చెప్ప మన్నారా?"

'చెప్పమనేగా అడగడం?'

"చెబితే మీకు కష్టం తోస్తుందేమో"

"కష్టమా? ఎందుకు? సరోజని కొట్టిందా?"

"సరోజనే కాదు; ఆమె రంకుమగడుకూడా కొట్టాడు"

'అదేమిటి?'

'అదే లోకంలో విచిత్రం. నమ్మినవారే నాశనంచేసేది'

"నాగన్నా...నాగన్నా...నిజమా?'

'అబద్ధం ఎప్పుడైనా ఆడానా? 'నాకళ్ళతో నేను చూచా— తలుపులు తోశాను. ఆకాముకులు కౌగిట పెనవైచుకున్నారు. ఆనం గతి మీతో చెబుతానని ఈప్రాయశ్చిత్తం చేశారు'

'నీవెందుకు ఊరుకున్నావ్'

"ఊరుకుంటం నాధర్మం కాబట్టి."

"అదేం ధర్మం. దుష్టులను శిక్షించకుండా విడిచి పెట్టడమ్మ ధర్మమా"

"తప్పక. యదార్థానికి దుష్టులను శిక్షించడానికీ, రక్షించ డానికే మనమెవరం?'

"మనం కాకపోతే ఇంకెవరు శిక్షించేది?'

'ప్రకృతివాళ్ళ నీనాడు కాముకులనుచేసి కళ్లుమూయించిందో ఆప్రకృతే వాళ్ళ నొకనాడు ప్రేమిా ప్రేమకులనుజేసి కళ్లు తెరిపిస్తుంది. కటిక చీకటిలో కన్నుకనుపించకుండా చేసిన ప్రకృతి- పగలు వేలు గిచ్చి కన్ను తెరిపించి మార్గంచూపించడంలేదూ? అలాగే పాపుల మొడకూడా ప్రణయదృష్టి ప్రసాదిస్తుంది'

'నాగన్నా! శత్రువృద్ధి హానికరంసుమా! పుట్టచెట్టును మింగి నట్లు మనల్ని మింగేస్తారు. శత్రువధ ధర్మం సుమా!'

'శత్రువులుంటేకదండీ వధించేది? లోకంలో అంతా మిత్రులే; శత్రువులు లేరు; శత్రుత్వంలో దుఃఖం, అశాంతి, క్రోధం, దాగు న్నాయి. మిత్రత్వంలో [illegible], [illegible], [illegible] దాగున్నాయి. ప్రేమలో [illegible] [illegible] లేనూ లేదండీ!''

'చాల్లే. నీవెఱ్రివేదాంతం, పిల్లలకలవాడివి. ఈనూరు రూపా యల నోటుతీసుకొని ఈరాత్రే ఆవెధవను కనిపెట్టి చంపేయ్. నీ కింకా మరో ఇద్దర్ని సాయంఇస్తాలే" అంటూ నూరురూపాయిలనోటు చేతిలో పెట్టాడు. నాగన్న ఆనోటునుచూస్తూ, నవ్వుతూ ఇలా గన్నాడు—

"మహాశయా! ఈనోట్లే-లోకం దృష్టిలో మిమ్మల్ని గొప్ప వారిని చేశాయ్; నన్ను పేదవాడిని చేశాయ్. నిజానికి గొప్పవాడు డబ్బున్నవాడు కాడు; సత్యం కలవాడు. మాకుటుంబం అంతాతిండి తిప్పలులేక ప్రాణాలు విడవగలంగాని ఈనీచపుకూడు తినలేం...... డబ్బు సంపాదనే జీవితంలో ముఖ్యాశయం అయితే అనేకమార్గాలు న్నాయి, కాని అది నాఆశయంకాదు. ధర్మార్జితమైన ధనసంపాదనే

సంపాదన. అలా కానినాడు దొంగతనమే. ఈలెఖను ఈగొప్పవా రంతా ప్రజలనుదోచే దొంగలే అని నమ్మండి...ఇటువంటి లంచాలు మీరు తీసుకోగలరు. మావంటి కూలీలు తీసుకోలేరు— క్షమించండి, తోటిసోదరుల చంపించే పనికి మావంటివారిని ప్రోత్సహించకండి.

మరొక్క విషయం—

ఏపని చెయ్యడంవల్ల అతడ్ని దుర్మార్గుడంటున్నారో అదనే మీరూ చేస్తున్నారని నమ్మండి.'

ఆమాటలంటూ వందరూపాయిలనోటూ ఆటిల్లమీద పార వేశాడు. కమీషనర్ ఆశ్చర్యపోయాడు.

"నాగన్నా! నావంటివారు నల్లబైకోట్లుండే దానికంటే, నీ వంటివారు నల్లబైమంది ఉండేచాలు. నిజమైన దేశభక్తుడవు నీవు; మేంకాము. కాని ఒక్కమాట చెబుతా చేస్తావా?'

'చెప్పండి."

'ఈవిషయమా లెక్కడా చెప్పనని వట్టువెయ్యి."

'అలాగే. చెప్పను.'

"ఇక ఇంటికి వెళ్లు.

"చిత్తం'

నాగన్నా జరిగిన విషయాలన్నీ తలచుకుంటూ, తన ఆత్మ నిగ్రహానికి ఆనందించుకుంటూ, ఇల్లు జేరాడు. భార్యా తన చెక్కిళ్లు చూచి "ఏమిటిది? ఎవరో కొట్టినట్లుంది?' అని అడిగినా 'నన్నేమీ అడగవద్దు' అనిచెప్పి ఏమీచెప్పలేదు...మాటతప్పలేదు. తప్పడాని కతడాశించేది కీర్తికాదుగా; పరమశాంతి.

—

3

యుద్ధం గొప్పవారిని మరింత గొప్పవారిని చేసింది; పేదవారిని మరింత పేదవారిని చేసింది. కంట్రోలు రేషనింగులు పేదవారిపట్లే వర్తించాయి. గొప్పవారి పట్ల ఏంవర్తించలేదు. గొప్పవారికి కావలసిన సరుకులన్నీ లభిస్తాయ్. వారికి కిరసనాల కరువులేదు. పుల్ల లకరువులేదు. పంచదార బియ్యం కరువులేదు. బట్టల కరువులేదు. పాలడబ్బాల కరువులేదు. ఏకరువూలేదు. పేదవారికంతా కరువే. దబ్బున్నా వస్తువులు దొరకవు వారికి. వారిముఖాలపైన ఏమూడు పంక్తులా ముండాబ్రహ్మ వ్రాశాడో తెలీదుకాని బ్రతికి నంతకాలం బాధే; చచ్చింతరువాత శవదహనానికీ బాధే. అసలు పేదవారీలో కంలో బాధకొరకు పుట్టి, బాధకొరకు పెరిగి, బాధకొరకు మర ణిస్తారనుకుంటా.

రోజులు గడుస్తున్న కొలది నాగన్న కుటుంబం జరగండకష్టం గాఉంది. ఎందుకంటే రోజులుగడుస్తున్నకొలదీ పిల్లల ఆకలి కడుపులు పెద్దవవుతున్నాయ్; వచ్చే ఆదాయంమాత్రం పెరగడంలేదు. దానికి తోడు కరువుకాటకాలు.

యుద్ధానికిముందు బియ్యానికి కుటుంబం అంతకూ అయిదురూ పాయిలయితే యుద్ధంలో పదిరూపాయిలు కావాలసి ఉంటుందికదా! దానికితోడు పిల్లలు పెద్దవాళ్ళవడంచేత, మరికొన్ని సేర్లబియ్యం కావ లసి రావడంచేత, కేవలం బియ్యానికే నాగన్న కుటుంబానికి పది హేనురూపాయిలు అవుతూ ఉన్నాయ్. మూడురూపాయిల ఇంటద్దిమిగిలిన పదిరూపాయిలతో సుబ్బమ్మ తన సంసారాన్ని గుట్టుగానే గడుపుతూ ఉంది. కాని ఎవ్వరికీ మూడుపూటల భోజనం ఉండడము లేదు. పిల్లలకు రెండుపూటలు, పెద్దవారికో అప్పుడు వంటిపూట భోజనం.

ఇలా కాలం గడుస్తూండగా నాగన్నను అప్పుడప్పుడు రాత్రి కాపలా (నైట్ వాచర్) వేస్తూండేవారు. అప్పుడు అతనికి పూర్వం ఉన్న చుట్ట అలవాటు మళ్ళీ సిద్ధం అయింది. చుట్టలకిలా లేదన్నా రోజుకొక రెండణాలు అవుతూ ఉన్నాయ్. దానితో కుటుంబం మరింత కష్టంగా గడుస్తూంది.

ఇదలాగుండగా పొద్దుటనుంచీ సాయంకాలంవరకూ రెండు పూటల తిండితో పనిచేయలేక ఆకలివేస్తున్నపుడో : రెండణాలచొప్పున కాఫీ దేవాలయంలో అర్చనకై చెల్లించేవాడు. ఇది క్రమీపా అలవాటైపోయింది. దానితో నెలకు ఫస్టు నాగన్నకే ఎనిమిదిరూపాయిలవుతూ వున్నాయ్. అప్పటినుంచీ సంసారానికి అప్పులు చెయ్యడం, ఆ అప్పులుతీరక బాధపడ్డం జరుగుతూ వచ్చింది.

ఇలా ఎంతకాలం గడుస్తుంది?

ఎంతకాలం బట్టల్లేక బాధపడగలరు? ఒకోరోజు సుబ్బమ్మకు చాలా కష్టంతోచేది. పెనిమిటినేమీ అసలేదు. తాను రోజులకొలదీ తిండిలేక పస్తుఉండనూలేదు. ఎంతమంచిగా ఉందామన్నా, ఎంతపతివ్రతగా ఉందామన్నా, ఆకలి పేగులు అరుస్తూంటే, వాటికి తిండి పడేయందే ఎలా?

సుబ్బమ్మ భోంచేసి రెండు రోజులయింది. మూడో రోజు ఉదయం వాకలి ఊడుస్తూ పడిపోయింది.

అప్పుడేలేచి రామకీర్తనలు పాడుకొనే నాగన్న చూచాడు. ఆమెను చేతులమీద లేవదీసి ఇంట్లో చాపపై పండుకోబెట్టాడు.

పది నిమిషాలకల్లా ఆమె మనషుల్లో వచ్చింది.

'సుబ్బా! వంట్లో ఎలాగుంది?'

'బాగానే ఉంది.'

"అలా పడిపోయావే?"

'... ... ...'

“చెప్పు సుబ్బా! చెప్పు.’

“ఏముందండీ? తిండి రెండు రోజులబట్టే లేదేమో స్పృహతప్పింది. పడిపోయా. ఇంతేగా.”

అతడాశ్చర్య చకితుడయ్యాడు.

“సుబ్బా! [illegible]నుంచీ [illegible]?”

‘[illegible]’

‘మరి నాతో చెప్పలేదే?’

“చెబుతే పాపం! మీరు కష్టపడరూ?” కష్టసుఖాలు ఇద్దరంకష్టపడే దానికంటే ఎవరో ఒకళ్ళం కష్టపడితే మంచిదికదూ?”

‘సుబ్బా! భార్యాభర్తలమయినప్పుడు కష్టసుఖాలు ఇద్దరము పంచుకోవాలికదా! నాతో ఆసంగతి చెబుతే నేనూ తిండిమాని నీతో పస్తుఉండేవాడ్నిగా’

‘నేనెన్ని కష్టాలైనా పడగలను గాని మీ కష్టాలు చూడగలనా ?’

‘సుబ్బా! ఎక్కడైనా నాలుగు నేర్లు అప్పు తీసుకోపోయావా ?

“ఎవరిస్తారండీ? ఇదివరకు అప్పుతెచ్చిన వాళ్ళకు మళ్ళీ ఇస్తేగా.”

సరే. ఒకమాట...జీతం అంతా నీకిస్తానునుకో. అప్పుడు సరిపోతుందా ?

కడుపునిండా తిననిపోతేసరి.

“జీతం అంతా ఇచ్చినా కడుపునిండా కూడు దొరకదూ?”

‘ఎలా దొరుకుతుందండీ. 15 రూపాయిలు బియ్యానికి, మూడు రూపాయలు అద్దికీ పోతే, ఇంక మిగిలేది—మీరంతా ఇస్తే—పది రూపాయలేకదూ? పది రూపాయలు సరిపోతాయా?’

నేనిచ్చినా చాలదంటావ్;

ఏదో ఉండీ లేనట్లు సరిపోతుంది.

అయితే సుబ్బా! రేపటినుంచి చుట్టలూ, కాఫీహోటలు మానేస్తా.

చుట్టలు మానేయండి. కాఫీ మానడం ఎందుకు? పగలు పగలల్లా కష్టపడతారు. ఆ మాత్రం అయినా తీసుకోకపోతే పని చేయగలరా? పైపెచ్చు జబ్బుపడరూ?

సుబ్బా...

మీరు బాగుంటేనే మాబాగు. మీ చెయ్యాడకపోతే మా డొక్కలు నిండవు. మీమీదేగా యావత్ కుటుంబం ఆధారపడింది.

అవునవును

ఒక్క పని చేస్తే బాగుండునేమో అనుకుంటా.

ఏమిటి?

నేను కూడా మీతోపాటు పని చేయకూడదూ?

నాగన్న ఆశ్చర్యపోయాడు.

సుబ్బా! పనా?

ఏం తప్పా?

ఆడది పని చెయ్యడమా?

ఎంతమంది ఆడవాళ్ళు చెయ్యడంలేదు? చదువుకోనివాళ్ళు చెయ్యడంలేదా! అంటారేమో! చదువుకున్న వాళ్ళెంతమంది చెయ్యడంలేదు? ప్లీడర్లు డాక్టర్లు ఎంతమంది స్త్రీలులేరు? తప్పయితే వాళ్ళంతా యెందుకు చేస్తారు?

వాళ్లు చదువుకున్నారు; పురుషులతో సమాన గౌరవం పొందుతున్నారు. కాబట్టి వారు పని చేసినా గౌరవమే; చేయకపోయినా గౌరవమే. కాని నీవేంచేస్తావ్?

ప్రతివారికీ ఎవరికి తగ్గాపని వారి కుంటుంది. వాళ్ళంతా పెద్దపెద్ద పనులుచేస్తే నేను ఏదో చిన్నపని చేస్తా.

ఏంపని ?

పూలూ పళ్ళూ అమ్మదామని అనుకుంటున్నాను. పెద్ద మ్మాయి ఇంట్లో పూలచెల్లు కడుతుంది; నేను అమ్ముతాను.

వీధి వీధి తిరిగి అమ్ముతావా ?

తప్పేం ?

సు...బ్బా !

అతని కన్నులనుండి నీళ్లు జలజలా కారిపోయాయ్. అతని హృదయాన్నెవరో పెగిలించి రైలుపట్టాలక్రింద పెట్టినట్లయింది.

అతని కన్నీళ్లు చూచిన ఆమె హృదయం కూడా కరిగి కన్నీరై పోయింది.

ఎందుకండీ ఈ కన్నీరు ?

సుబ్బా ! ఈ దరిద్రునే పెళ్ళి చేసుకోపోతే నీకిన్ని కష్టాలు రాకుండా ఉండేవికదా ?

దరిద్రం నా తలపై వ్రాసి ఉన్నప్పుడు మిమ్మల్నే కాదు, మహారాజును చేసుకున్నా అతడు పకీరై తీరతాడు. అదృష్టం బాగో పోతే అన్ని ఆపదలు మనవే. కాని కాలం రాగానే హరిశ్చంద్రుడు కాటి కాపరై తుదకు ఇల్లాలిని కూడా అమ్ముకోలేదూ! కట్టు బట్టకూడా లేక అర్ధాంగిని గోల్పోయి కారడవుల్లో అష్టకష్టాలూ నలమహారాజు పడలేదు. త్రిభువనాలనూ జయించిన త్యాగమూర్తి బలిమహారాజు సేవకుడు కాలేదూ ? శ్రీ రామచంద్రుడు భార్యను గోల్పోయి అరణ్యవాసం చేయలేదూ ?

ఇలా ఎంతమందో ! ఎవరి తల వ్రాతను ఎవరు చెరుప గలరండీ ?

అయితే మన ఈ దరిద్రం కూడా మన తల వ్రాతవల్ల వచ్చిందేనంటావా?

తప్పక.

తప్పక కాదమ్మా! తప్పక కాదు నాన్నా! ఈ దారిద్ర్యం పూర్వజన్మ కర్మ వల్ల రాలేదు. ఈ జన్మ కర్మవల్లే వచ్చింది. అంటూ పెద్ద కూతురు లక్ష్మి నిశ్చయం అయ్యింది.

తండ్రి ఆమె వంక విచిత్రంగా చూచాడు.

'నిజమా లక్ష్మీ!'

నిజమని ఇదివరకు ఒకసారి చెప్పలేదూ?

'యీ జన్మకర్మవల్లే మనకే దారిద్ర్యం?'

'నల హరిశ్చంద్రాది మహారాజులకు?'

"వారి పూర్వజన్మ కర్మ'

'అదెలా?'

నాన్నా! ఒక మహాధర్మ సంస్థాపనార్థం జీవితకాలం కష్టాలు అనుభవించ వచ్చు. అది పూర్వజన్మ కర్మ కావచ్చు; లేదా యీ జన్మ కర్మయినా కావచ్చు.

కాని బ్రతకడానికి కావలసినంత డబ్బైనా గడించే మార్గాలు చూచుకోకుండా ఇంటిలో సోమరుల్లా కూర్చుని 'అంతా తలవ్రాత, "అంతా పూర్వజన్మ కర్మ' అంటే భుక్తిగడుస్తుందా?

నాన్నా! మీరు సాయ శక్తులా రెక్కలు ముక్కలయ్యేటట్లు కష్టపడుతున్నారు. కాని ఆదాయం కుటుంబం పెద్దదవడం వల్లనే నండీ, వచ్చే ఆదాయంపడే శ్రమకు చాలనంత తక్కువేవస్తుంద నండీ, ఏకారణం అయినా చెప్పండీ, ఆ ఆదాయం మనకు చాలడం లేదు. అందరకూ రెండు పూటలైనా కడుపునిండా భోజనంలేకుండా ఎంత కాలం ఇలా కష్టాలు పాలుకావడం 'కష్టాలు పాలుకాక చేసేద్దేమిటమ్మా!'

'లక్షణములున్నాయ్.

'ఆడవారికి కాదమ్మా, మగవారికి,

'కష్టపడవలసింది మగవారేకాదు; ఆడవారుకూడా కష్ట పడాలి.,

ఆడవారూ కష్టపడాలి. ఎక్కడ? ఇంటిలో- మగవారుబయట, లక్ష్మీ! కుటుంబసంరక్షణార్థం ధనార్జన ఎంత అవసరమో, కుటుంబ సంరక్షణార్థం గృహకృత్యాలు నిర్వహించడంకూడా అంతే అవసరం అందుకనే గాంధీజీ ఆడవారు ఇంటిపనీ, మగవారు బయటపనీ చెయ్యాలని అన్నారు.

ఎప్పుడు? మగవారు తెచ్చే ఆర్జనవల్ల కుటుంబపోషణ జరుగుతూఉంటే, జరగనప్పుడు ఆడవారు కుటుంబ సంరక్షణార్థం పనిచెయ్యడం తప్పన్నారా!

నాన్నా! ఆయన ఉద్దేశం ఆడదానికి ఘోషాకావాలని కాదు. అలాగైతే స్త్రీలు రాజకీయాల్లో ఎందుకుపనిచేయాలంటారు!

నాన్నా! స్త్రీలు సామాన్యమైన పనులు చేయడానికి భయపడితే, రేపు స్వాతంత్ర్య సముపార్జన నిమిత్తమై యుద్ధం చేయవలసి ఉంటుంది-అప్పుడెలా?

ఒప్పుకుంటా తల్లీ నీవు చెప్పినవన్నీ ఒప్పుకుంటా, కాదనను. కాని ఇంత బ్రతుకూ బ్రతికిన ఈ కుటుంబంలో ఆడది బయట పని చేస్తుంటుంటే-తలెత్తి నేను తిరగగలనా?

ఆడది పనిచేస్తే సిగ్గుపడ నవసరం లేదు నాన్నా? దొంగ పనిచేస్తే సిగ్గుపడాలి, వ్యభిచారం చేస్తే సిగ్గుపడాలి. అంతేగాని చెమటూడ్చి కష్టించి, ఆర్జించి, కుటుంబసంరక్షణ చేస్తుంటే గర్వించాలి కాని సిగ్గుపడడం ఎందుకు?

అయితే ఏం చెయ్యమంటావ్ తల్లీ!

అమ్మను ఇంటి విషయం చూడనీయండి. నేను నలుగురి పిల్లలకు చదువుచెప్పి పదిరూపాయలు గడిస్తా. అదీ చాలపోతే అమ్మకూడాపని చేయవలసి ఉంటుంది తప్పలేదు.

పెళ్ళికాని నీవు బయటకెళ్ళడమా?

పెళ్ళికాని నేను మనిషినీ కానా? పశువులే ఆహారం నిమిత్తం బయటకు వెళ్ళినప్పుడు మనుష్యులు వెళ్ళరాదా? ఆవునన్నా నీతి కూడా ఆడదానికి లేదనుకున్నారా?

లోకులు కాకులను హంసలు చేద్దాం— అది మనకర్తవ్యం. కాకులనీ కలకాలం వారినీ వారి అజ్ఞానంలో విడిచి వేయడంధర్మమా కాకులను హంసలుచేసీ, నీటినుంచి పాలను వేరుచేసినట్లుగా, . చెడ్డనుంచి మంచినీ వేరుచేస్తారు. అప్పుడే మానవులు మానవులౌతారు. లేకపోతే పశువులే

అమ్మా! లక్ష్మీ! ఇంత పెద్ద దానవయినా కట్నాలిచ్చి పెళ్ళి చేయలేనందుకే—రోజుకు రోజుకు కుంగి కుంగి ఏడుస్తూంటే- బయటకు పంపి పనికూడా చేయించనా?

నాన్నా! కట్నాలిచ్చి సంతలో కొన్న ఒక మగ పశువుకు నన్ను పెట్టి నాజీవితాన్ని నాశనంచేసే దానికంటే, యావజ్జీవం బ్రహ్మచారిణిగానైనా ఉండడం మంచిది. అన్నా! పెళ్ళీడుకొచ్చిన పిల్లకు ఇవ్వవలసింది విజ్ఞానం, స్వతంత్రభావాలు, అభ్యుదయ ఆశయాలు అంతేకాని కట్నాలిచ్చికొన్నా పశువులకు అంటకట్టి హృదయాన్ని చిదగగొట్టడంకాదు.

నాన్నా! ఒక్కమాట చెబుతావినండి. మీరు ఒప్పుకున్నా ఒప్పుకోపోయినా నేను రేపటినుంచే ఏదో విధాన్నధర్మపథంలో ధనార్జనచేసి కుటుంబసంరక్షణచేయడం న్యాయం. అడుగడుగుకూ ఆపదలు శంకిస్తూ ఈస్వార్థసంఘానికి తలలొగ్గడంకంటే నీచం మరొకటిలేదు.

"కూలిపని" తప్పులేదు. నీవింక విచారించక——,

ఆమాటలంటూ మరోగదిలోకి లక్ష్మి వెళ్లిపోయింది.

నాగన్నా సుబ్బమ్మలు అలాగే ఒకరిముఖం ఒకరు చూచుకుంటూ, కన్నీళ్ళులోలోన దిగమింగుకుంటూ కూర్చొన్నారు.

పదినిముషాలు ఎవ్వరూ ఏం మాటలాడుకోలేదు.

నిమ్మదిగా నాగన్న ప్రారంభించాడు.

"సుబ్బా! నీవు పనిచేస్తానంటేనే వీల్లేదన్నా! ఈడొచ్చినపిల్లను ఇడిచిపెట్టడం ఇంకెంత కష్టమో చూడు.

'ఏం కష్టం అండీ! అమ్మాయ్ చెప్పినవన్నీ బాగున్నాయ్. బ్రతకడానికి మార్గాలాలో జుంచాలి కాని వారేమంటారో వీరేమంటారో అని భయపడి వస్తుంటే లాభం ఏముంది? అమ్మాయిపనిచేస్తే తప్పనే అయ్యాలంతా మనకు తిండిలేకపోతే ఏమైనా పెడుతున్నారా మనం చస్తుంటే వారు కన్నీరు కారుస్తున్నారా! అటువంటి ఈస్వార్థపరులకెందుకండీ భయం! ఏం తప్పచేస్తున్నాం అని "కూలి పని" తప్పా!—

కానియ్, కానియ్. ముందేం జరుగనున్నదో- కానియ్!

అతను కన్నీరు తుడుచుకున్నాడు. ఆమె 'యీపూటకెలా!, అంటూ కన్నీళ్ళు లోలోపలే తడిపి, ముగ్గులు పెట్టింది కొత్తుటిబొట్టులలో! వరిటో ఈదారిద్ర్య పరీక్షనం!

౪

కండలు తిరిగి దుక్కల్లాగున్న "హానరబుల్ బెగ్గర్సు"కు దక్షిణిచ్చే లోకం— తంతాను, హిందుస్తానసే కాడీలకు తాగబోయించే లోకం— జూదగాండ్రను గౌరవించే లోకం— తార్పుగాళ్ళను ధనవంతులుచేసే లోకం. సోమారులను, వ్యర్థజీవులను, మోసగాండ్రను ఆదరించే లోకం— మతంపేరుచెప్పి లోకాన్ని వంచించే దొంగభక్తులకు వంగి వంగి గులాముల్లా సలాములుచేసి పూజించే లోకం- జాతి కుల మతభేదాలు కల్పించి పాటించే, మురికిజీవాల నుద్ధరించే లోకం— దేశద్రోహులను నుతించే లోకం- ఈ గుడ్డిలోకం. పగలు పగలల్లా చెమటూడ్చి, నెత్తుటి కన్నీటి బొట్టులోడ్చి, కష్టించి "కూ లి ప ని" చేసే ధర్మమూర్తికి తిండిపెట్టలేదూ? కూలీ బక్కఅణా అయినా ఎక్కువ ఇవ్వలేదూ?

లక్షాధికారులు తమ 'లగ్జరీ' ల కోసం వెచ్చించే డబ్బువల్ల ఎంతమంది కూలీలు బ్రతుకుతారో! కోటీశ్వరులు తమ పాపపరిహారార్థం దేవుళ్ళకని ఇచ్చిన భూములలోవచ్చే ఆదాయంవల్ల ఎంతమంది పేదవారు బ్రతుకుతారో ఆలోచించండి!

మీరు వినియోగించేడబ్బు సద్వినియోగం చేస్తున్నారో లేదో యోచించండి? నాగన్న కుటుంబాలవంటి కుటుంబాలెన్ని ఈవ్రపంచ బలిపీఠంపై నెత్తురు కక్కుకొని చస్తున్నాయో ఆలోచించండి....

అదృష్టులకు పెట్టేబదులు ఈకష్టించే కూలివాళ్ళకు పెట్టరాదూ? ఏమన్నా అంటే "వాళ్ళకర్మం" అంటారా? ఇదేనా మీధర్మం? ఏ దొంగ మతగురువు బోధించాడండీ మీకీ ముద్రిష్టపు బోధన...

ఏకర్షక కార్మికులపై- ఏకూలిపనివాళ్ళపై- ఈ దేశసౌభాగ్యం

ఆధారపడిఉందో- ఆకష్టజీవుల గుండెలపైనుంచేగా మీస్వార్థ ధాలను నడిపేది! మీఇనుప రథచక్రాల క్రిందపడి, చిదికిన గుండెలనుంచి, జారిన వేడినెత్తుటిబొట్లు మీభార్యలకు కుంకుమ బొట్లు పెట్టేది!

ఎంతకాలం దౌష్ట్యం! ఎంతకాలం మీస్వార్థం! ఎంత కాలము మీభాధాజీవిత గాథా మాలిన్యం! ఎంతకాలం మీకుళ్లిపోయిన శిగాలలో, ఎండిపోయిన మెదళ్ళకుపట్టిన సాలిగూళ్ళలివానం! ఎంతకాలం మీనిట్టూర్పు విషవాయు ప్రయోగం!

కన్నులు తెరవండి. కలియుగ చిత్రనాటకంలో విచిత్రఘట్టాలను పరిశీలించండి. మీతనువులు నేలపై వాలకముందే ధర్మపథం తెలిసికోండి. లేవండి.

కష్టజీవుల కన్నీరు కార్పించేచోట నివసించేది దేవుడు కాదు, దెయ్యం- భూతప్రేతాదిసంఘం. అక్కడ వినిపించేది జయఘంటిక కాదు; ఘూంకరావాది సంక్షోభం...

తెలిసిందా! తెలిస్తే కష్టజీవుల నాదరించండి, తెలియకపోతే మీసమాధులు మీరేతవ్వుకొని మీరేపూడ్చుకొని చావండి. శని విరగడై పోతుంది...

♦ ♦ ♦

లక్ష్మి తన వినయ విధేయతలచేత, నోటిమాటలోని తీపిచేత, నాలుగు ప్రయివేట్లు సంపాదించింది. నలుగురూనాలుగయిదులుఇరవై రూపాయలిస్తున్నారు. దానితో సంసారం చక్కగా నిర్వహింపబడుతూంది. అంతా మూడుపూట్లా కడుపునిండా తింటున్నారు.

ఇలా ఎంతకాలం!

మూడు నెలల ముచ్చటలో మురిసి, చివురులు తొడిగిన వారి జీవితాలపై గ్రీష్మము కాలుపెట్టింది. శుభ్రంగా బ్రతుకుతున్న

నాగన్న కుటుంబాన్ని చూచి సహించలేపోయింది స్వార్థ సంఘం. ఈర్ష్యతో కుళ్లిపోతున్నారు కొందరు.

దానితో చెలరేగాయి వాదోపవాదాలు, లక్ష్మిపై నిందాపనిందలు.

నాగన్న మునిసిపల్ ఆఫీసులో కూర్చున్నాడు. అతనిని చూడకుండా ఇద్దరిలా మాట్లాడుకుంటూ ఉన్నారు.

"రామం! నాగన్న కొత్తబట్టలు తొడుగుతున్నాడు చూశావా!

"ఆడది పిక్కిందంటే సంపాదనకు లోటేమిటి?"

"ఏమిటి? లక్ష్మి మంచిదనుకున్నామే."

"కథ తెలిసేవరకు అంతా మంచివాళ్ళే."

"ఏం జరిగిందేమిటోయ్?"

"ఏముంది? ఒకరా' ఇద్దరా? ఊరకుక్కలు ఎందరో!"

"నిజం?"

"ప్లీడరుగారింట్లో నెమ్మదిగా జేరింది అమ్మాయికి ప్రయివేటని- ఇప్పుడాయన ఆమె గదితలుపులేసుకొని బయటకు రారట."

"రామ. రామ. ఎంత ఘోరం!"

"తరువాత డాక్టరుగారింట్లో జేరింది-వాళ్ళ అమ్మాయికి కుట్టుపని నేర్పుతానని అక్కడితో ఆడాక్టర్ని మరిగిందే."

"ఇంక చెప్పకురా బాబు. వినలేం. ఇంతకూ పొట్టకక్కుర్తి అలా చేయిస్తుంది. అయినా ఈడొచ్చిన అమ్మాయికి పెళ్ళిచేసి ఒక ఇంటిదానిని చేయకుండా, అలా ఊరంట పంపడం ఏమిటి?"

'నలుగురూ నిలబెట్టి అడిగేవాళ్లులేక పోతేసరి. వెధవేషాలు.

నాగన్న ఇంక ఆమాటలు వినలేపోయాడు. అక్కడనుంచి వెళ్ళిపోయాడు. అతని తలనెవరో ముక్కలు ముక్కలుగా చిదకొడుతున్నట్లయింది.

కాని వారంతా అలాగే లక్ష్మిగురించి నిందగా మాట్లాడు కుంటూ ఉన్నారు. అతనొకసారి వెళ్లి కమీషనర్‌గారని విన్నాడు. వారిని కలిసి విషయాలు తెలుసుకున్నాడు. వారు మరోనాలుగు కలిపి చెప్పారు.

కమీషనర్ తన ఆఫీసులో మంచి [illegible] తాలింపనున్నాడు. లోలోన పొంగిపోయాడు.

♦ ♦ ♦

సాయంత్రం రాత్రి 7 గంటలకు ఇల్లు చేరాడు. లక్ష్మి ఒంటరిగా [illegible] రాలేదు. [illegible] స్థిరం అయిపోయింది. లక్ష్మిపై [illegible] [illegible] న్నాడు.

ఆ రాత్రిలో భార్యనడిగాడు.

[illegible] ఇల్లు [illegible] లేవండి.”

“[illegible]; చచ్చింతరువాత నరకంగా చేయింతురు గాక లేండి.”

అలాగా [illegible]!”

“సుబ్బా! [illegible]. శవదహనానికి గాని, దినవారాలకు గాని నీకేం భయం లేదు. మీ అమ్మాయి ఉండగా కావలసినంత సంపాదిస్తుంది.”

“మీకు లేక్కైనా పోయిందా?”

“పోకేంచేస్తుంది! పడుపు వృత్తిచే జీవితంగడిపే రోజులు వస్తుంటే—”

‘లక్ష్మిని లోకం అర్థంచేసుకో పోవచ్చు; మీరుకూడా అర్థం చేసుకో లేరా?”

“చేసుకుంటే ఇంకాగంటూడా అమ్మా! లక్ష్మి ఒకనొకనాడు వివేకి; గుణవంతురాలు. ఈనాడు వ్యభిచారిణి; కులట; పతిత; నీచ-

ఇంకా మహాపాతకం...కదా నాన్నా ? తిండిలేక పురుగులా మాడే రోజుల్లో, మనం చచ్చామా? బ్రతికామా? అని అడగని ఈ పెద్దమనుషులకెందుకో నేడు మా విషయాలు!" అని నాటి సంభాషణ అప్పుడే ఇంటికివచ్చి విన్న లక్ష్మి అంటూ లోపలికి వచ్చింది.

లక్ష్మి నిష్కల్మష హృదయం, నిర్మలానందం చూచి తండ్రి గజగజలాడిపోయాడు.

"అమ్మా! లక్ష్మీ! మనకు తిండిలేనప్పుడు తిండి పెట్టని ఈ లోకం నేడు మనకు తిండికలిగినప్పుడు ఈర్ష్యలతో కుళ్ళి పోతున్నదని నాకు తెలియక కాదమ్మా!"

"మరెందుకు?

'ఎదిగిన పిల్లవు—'

"అయితే-'

'ఎదిగిన పిల్లకు పెళ్లిచేసే బాధ్యత తల్లిదండ్రులకు కదమ్మా!'

'ఎన్నటికీ కాదు నాన్నా! ఇది పురాణయుగం కాదు; నవయుగం. ఎవరిపెళ్లి వారే చేసుకుంటారు గాని మరొకరెవ్వరూ చేయరు!

"నీ పెళ్లి మేం చెయ్యొద్దూ!"

'మీరెందుకు చేస్తారు నాన్నా? నా పెళ్ళి నేనే చేసుకుంటాను కాని...'

"జాతికుల మత సాంప్రదాయాలు చూసుకోవద్దూ!"

"ఎందుకూ? పెళ్లి వధూవరుల ప్రేమపై ఆధారపడి ఉంటుంది కాని, జాతి కులమతభేదాలపై ఎలా ఆధారపడి ఉంటుంది?

గాంధీగారి అబ్బాయిని చేసుకొన్న రాజగోపాలాచారిగారి అమ్మాయి తక్కువకులం వారిని పెళ్లిచేసుకుంటంచేత దాంపత్యసుఖం అనుభవించడం లేదా?,

లక్ష్మీ! వారు మహాత్ములు. వారుచేసే తప్పులు కనబడవు.

'అదేమిటి? మహాత్ములు తప్పులుచేస్తారా? చేస్తే మహాత్ము లౌతారా?''

"ఎలాగైనా వారు పెద్దలు."

"ఎలాగయ్యారు నాన్నా!''

"మంచి పనులు చేసి.''

"వారిలా మనంకూడా మంచి పనులుచేద్దాం; మహాత్ము లౌదాం.''

"మనకు సాధ్యమా లక్ష్మీ!''

'మానవులకు సాధ్యం కానిదీ ప్రపంచంలో ఏమున్నది; నాన్నా మానవులు తమ అద్వితీయ శక్తిని గ్రహించబట్టే చేపల్లా నీటిలో ఉంటున్నారు; పక్షుల్లా గాలిలో ఎగురుతున్నారు; పురుగుల్లామట్టిలో ఉంటున్నారు; నోటమాట రాకుండానే ఎదుటిమనిషి భావాలు గుర్తి స్తున్నారు; ప్రాణంలేని యంత్రాలు నిర్మించి- దేశాలను నిర్మూలం చేస్తున్నారు, పునర్నిర్మాణం కావిస్తున్నారు; ఇంక ఏం చెయ్యాలి?'

"అమ్మా! నీతో మాట్లాడలేను. నీవెన్నైనా చెప్పు- ఆడది పనిచేస్తే అపఖ్యాతి తప్పదు; ఆఅపఖ్యాతి నేను భరించలేను. నీవు ఇలాగే పనిచేస్తూ-ంటే, నలుగురు నిందించే నిందలువినలేక, ఏవిషమో తీసుకు చావడం ఖాయం''

"నాన్నా! నేను ఎట్టిఅపరాధం చేయకపోయినా, ఎట్టి అవినీతి కార్యం ఆచరించకపోయినా, అన్యాయంగా, అక్రమంగా నన్ను నిం దించే నీచలోకాని భయపడి, పిరికివాళ్లై విషం తీసుకొని మరణిస్తే నేనెంతమాత్రం విచారించను''

"విచారించవద్దూ?''

'ఎన్నడూ విచారించను. నాన్నా! ఈ లోకంలో సిరికి వారికి స్థానంలేదు. దుష్టులైనా మన భరతమాత తన పిల్లని కడుపులో దాసుకో గలదుగాని సిరికివారిని దాచుకో లేదు.

"లక్ష్మీ! నీవు లోకంలో ఉన్నావు కదా...'

"అవును. లోకంలో నేనున్నాను. నాలో లోకం [illegible] ఏ భూదేవి గుండెమీద నేటివరకూ నడుస్తున్నానో, ఆ భూదేవే అనురాగం తో చచ్చిందాకా [illegible] నన్ను [illegible] దాచు [illegible]! [illegible] రని [illegible]."

"[illegible]! [illegible] నాన్నా [illegible]!"

"నాన్నా! [illegible] చెబుతున్నా. [illegible] నాచి నీవు భయపడుతున్నావో అలాగాన్ని నేను ఒకనాటికి [illegible] గలుగుతా నని నమ్ము.

[illegible] స్వర్గంలోకి [illegible] వాంఛ [illegible] నీకు— కేవల [illegible] లో [illegible], నువ్వు నన్ను పెంచి నీకు—జీవిత ధ్యేయం ఎలా అర్థమౌతుంది? అంటూ ఆమె లోపలకు వెళ్ళిపోయింది.

తండ్రి కూతుళ్ళమనస్సుల్లో కలతలు బయలుదేరాయనుకొని సుబ్బన్న కుమిలిపోయింది. నాగన్న తానేమిచేయాలో తెలియక ఆలోచనల్లో పడిపోయాడు. ఒకరిహృదయం మరొకరికి అర్థంకాక పోతే ఎంత బాధుంది?

— —

5

లేనిపోనిమాటలు, కల్పితగాథలు విన్నావాళ్లు చెడిపోయి నట్లుగా మరెవ్వరూ చెడిపోలేరు కమీషనరుగారికి మనసు మరలింది లక్ష్మిపై. తనకూతురుకు ప్రయివేటు చెప్పమని ఇంటికి రప్పించాడు.

పదిరోజులయింది.

ఇంట్లో భార్యనూ పిల్లల్ని పేరంటకానికని మరోయింటికి పంపించాడు.

లక్ష్మివచ్చింది.

కామోత్కంఠుడైన కమీషనర్ ఆమెతో అవీ ఇవీ మాట లాడుతూ దగ్గరజేరి తలుపువేశాడు.

ఆమె నవ్వుతూ అతనిముందు నిలబడింది.

"లక్ష్మీ! నీవంటే నాకెంతకాలంనుంచో ప్రేమ. నాప్రేమ నిరాకరిస్తే ప్రాణాలు వదిలివేయడమే కాని మరోశరణ్యం లేదు."

"ఊహూ! శరణ్యంలేదూ!"

"లక్ష్మీ! ఎవ్వరూలేరు. అందర్నీ పంపించి వేశాను. నీవూ... నేనే...ఆలశ్యంచేస్తే అమ్మగారొస్తారేమో!'

"ఆమెకు తెలీదా!'

తెలుసునులే. చెప్పేపంపించా.

"భర్త వ్యభిచారానికి తోడ్పడే పతివ్రతా శిరోమణి అన్న మాట...బాగు. బాగు. మీ దాంపత్యానికి చాలా సంతోషించాగాని లేవండి."

లేవలసిందే.

"లేకపోతే లేచేటట్లు చేస్తా. మీ గొప్ప తనానికి లొంగే

అవినీతురాలు కాదు సుమండీ ఈ లక్ష్మి. ప్రాణానైనా విడువగలదు కాని శీలాన్ని పోగొట్టుకోలేదు."

లక్ష్మి!

"బలవంతం ఏ స్త్రీని ఏ పురుషుడూ ఈ సృష్టిలో చేయలేడు. ఒక్కసారి ఎలుగెత్తి కేక వేస్తే ఎందరురారు...లేవండి...ఆత్మశక్తి లేని అబలను కాను...మీ బానిసత్వానికి శరీరాన్ని అమ్ముకొన్న నాగన్ననుకాను...ఊఁ తీయండి తలుపు."

ఆమె అతనిని శవాన్ని తోసినట్లు తోసివేసి, తలుపులు తీసుకొని "ఇందుకా పరియివేటు" అని నవ్వుతూ వెళ్ళిపోయింది. స్త్రీ సాహిస్తే చేయలేనిదేముంది?

♦ ♦ ♦ ♦ ♦

సుబ్బమ్మ నీళ్ళకు పంపుకు వెళితే నలుగురూ నవ్వడం ప్రారంభించారు. ఎక్కడకు వెళితే అక్కడల్లా వికటంగా నవ్వుతున్నారు.

'ఎందుకు నవ్వుతున్నారు? ఎందుకా విరగబాటు? అంటే 'మేమెందుకు నవ్వుతాం. మాకేం పని? మా అమ్మాయి ఏమైనా వ్యభిచారంచేసి గడిస్తుందని విరగబడతామా? అని జవాబు చెప్పేవరికి ఆమెకు ఎక్కడలేని సిగ్గుకలిగింది...

బయటికివెళ్ళి పనిచేసి డబ్బునుపాదించవద్దంటే కూతురు వినదు—పెళ్ళిచెయ్యమంటే డబ్బులేదంటాడు భర్త— లోకంచూస్తె కాకుల్లాగ కళ్లుపొడిచేస్తుంది...ఇటువంటి బ్రతుకు బ్రతికేదానికంటె చస్తేమేలనుకుంది.

ఇంటికివెళ్ళింది, ఇద్దరిపిల్లలను పక్కింటిలో అప్పచెప్పింది—

అంతే—

ఉద్రేకం ఆపుకోలేక ఛతాకు ఉత్తరంవ్రాసి— కాళ్ళకు కొంత

పెట్టి కోక చుట్టుకొని, ఇంటిస్తంభానికి తగిలించి ఉరి పోసుకొని ప్రాణ త్యాగంచేసింది.

♦ ♦ ♦

అక్కడ మునిసిపల్ ఆఫీసులో కమీషనర్ లేనిపోనివన్నీ లక్ష్మిగారి దెబ్బకు ఊళ్ళోవాళ్ళని పిలిచి, చాడవసాడీలు చెప్పినందుకు తల వాచేటట్లు చివాట్లు పెడుతున్నాడు. అవన్నీ పక్కనుంచి నాగన్న విన్నాడు. అతని ఆనందం వర్ణించలేం—"నా కూతురు ఇంత గొప్పదా? లోకం ఎన్ని అన్యాయంగా అమాయకులమీద కల్పిస్తుందో" అనుకుంటూ వెళ్ళిపోతున్నాడు.

ఆఖరిలో కమీషనర్ నాగన్నను పిలిచాడు. "నాగన్నా! నీ కూతురే స్వర్గసీమకు పోయిన లక్ష్మి! అటువంటి మహాసాధ్విని నా జన్మంలో చూడలేదు; చూడబోననుకో! అని చెప్పాడు.

'చిత్తం బాబయ్యా. చిత్తం. మంచిదేనండి 'అని నాగన్న లోలోన నవ్వుకున్నాడు.

'నాగన్నా! లోకులు కాకులవంటి వారు. మీ అమ్మాయి మీద లేనిపోనివి కల్పిస్తారు. విచారించకు. ఆమె ఏనాడో ఒక నాడు లోకాన్ని సంఘరథ సారథి కాగలదు. నమ్ము. వెళ్ళు.'

'అలాగే. అలాగే.'

నాగన్న కూతురుపై అనుమానపడి కుంగిపోయినందుకు చాలా విచారించాడు. అటువంటి సద్గుణరాలపై లేని పోని కల్పించిన లోకాన్ని అసహ్యంగా చూచాడు.

'పాపం! సుబ్బ తన కూతురుగూర్చి అప్పుడప్పుడు ఎంత బాధపడుతుండేదో—ఈ దెబ్బతో పూర్తిగా అసంగపడేటట్లు చేస్తా. తన కూతురు గొప్పతనం వింటే ఎంతగా సంతోషిస్తుందో! కమీషనర్ గారు చెప్పిన మాటలన్నీ చెబుతే ఎంతగా పొంగిపోతుందో!"

అనుకుంటూ రాత్రి తొమ్మిది గంటలకు ఆనందంతో ఇల్లు చేరాడు.

◆ ◆ ◆ ◆ ◆

ఇంటి తలుపు వేసి ఉంది. లోపల గడియపెట్టి సుబ్బమ్మ పిల్లలతో ఏం చేస్తుందా? అనుకుంటూ ఎదుట కూర్చున్నాడు.

ఎంత సేపటికి ఎన్ని పిలిచినా లోపలనుంచి ఎవ్వరూ జవాబు చెప్పరు.

అతడాశ్చర్యపోయాడు.

తన కూతురుకు నిశ్చయం అంతా చెప్పి భార్యను ఆనందపరచాలని ఒక మూలా—ఏమయిందా అను రెండోమూల అతనిని వెఱ్ఱివానిని చేస్తున్నాయ్.

అతడలాగే గుమ్మం ముందు కూర్చున్నాడు. అంతలోకే లక్ష్మి వచ్చింది. విషయాన్ని చెప్పేడు... ఆమె ఇంటిపక్క వెంకన్నను పిలిచి అటుకెక్కి లోపల వాళ్ళమ్మ ఏం చేస్తుందో చూచి చెప్పమంది.

అతడు అటుకెక్కి చూచాడు.

ఒకే పెద్ద కేకవేశాడు.

"అమ్మో! శవం! శవం! ఉరి!"

ఆ మాట అంటూనే వెంకన్న అటుకు దిగాడు. నాగన్న ఉరా? ఉరా? ఎవరు? సుబ్బే... సుబ్బే! అంటూ మూర్ఛపోయాడు. ఎంత సేపటికీ పాపం స్మృతి రాలేదు.

ఈ లోపుగా ధైర్యశాలి అయిన లక్ష్మి పోలీసుస్టేషనుకు కబురు పంపింది. వెంటనే సబిన్‌స్పెక్టర్ నలుగురు పోలీసులతో వచ్చారు.

వారి సహాయంతో తలుపులు పగలకొట్టించి లోపల ప్రవేశించారు.

అప్పుడే తెలివిలోకొచ్చిన నాగన్న వాళ్ళతో లోపలకు వెళ్ళాను,

ఇంకేముంది?

భార్య ఉరితీసుకుని. శవం వేలాడుతూంది. "సుబ్బా! సుబ్బా! ఎంతపనిచేశావ్!" అని పెద్ద కేక వేసి మళ్ళీ మూర్ఛపోయాను. అంతలో పిల్లలువచ్చారు. అంతా గొల్లుమన్నారు.

లక్ష్మిమాత్రం గంభీరమూర్తిలాగ తల్లివంక అలాగే చూస్తూ నిలబడింది. అంత తల్లి కాళ్ళదగ్గర ఉత్తరం దొరికింది. దానిని తీసి సబ్ ఇన్స్పెక్టరుకిచ్చింది,

దాంట్లో ఇలావుంది.

"బావా!

[illegible] నరకంలో వస్తాను. ఇక్కడ స్వర్గము అంటారే వారు. ఇప్పుడే నా స్వర్గం అయింది. కారణం నేను మనశ్శాంతిని ఐశ్వర్యం పొందుతున్నాను ఇదేను మా ఇల్లు స్వర్గము; నేను దేవతను.

పాపం! [illegible] ఊపిరి వచ్చేసరికి [illegible] పోతుంది. ముత్యాల కోమలంగా ఉన్న నాశరీరం బిగిసి శిలాయిలాగై పోతుంది.

— అందరిలోనే నన్ను అల్లా వేడుకున్న, కల్పించిన, నానా గాలంలో ఎదురీత కొట్టే నిప్పులా ఎర్రగా ఉన్న నానెత్తురు— మొగ్గులా చల్లబడిపోతుంది. వేడిగా ఉన్న నాశరీరం చల్లబడిపోతుంది.

నాశరీరానికి [illegible] — పాపం! ఎంతగా ఏడుస్తారో! ఎప్పుడైనా బాధతో ఒకనిముషం దీనముఖం కంది ఎర్రబడితే చూడలేని

నేను—మీరు వలవలా ఏడుస్తూ, లోట్టపోయిన నాకన్నులలో మీ కన్నీరు నింపుతున్నా, జాలితో ఒక్క నిట్టూర్పు పుచ్చను కదా!

నాథా!

పిల్లలిద్దరూ నాశవంపైపడి "అమ్మా! అమ్మా! అమ్మా!" అని వెక్కి వెక్కి ఏడుస్తూంటే, ఓదార్చలేక మీరు [illegible] లోకాన్ని తనతో నడిపించుకోగల లక్ష్మి లోలోన కన్నీళ్లు మ్రింగుకుంటూ ఎంత వ్యథ చెందుతుందో!

నవ్వుకుంటూ "పాపం! బ్రతికినంత కాలం సంసారం [illegible] [illegible] చక్కబెడుతున్నా [illegible] అంటుంటే మీరు ఎన్నెలా భావిస్తారో!

అన్నింటికంటే విచిత్రం—మొన్న నాకన్న [illegible] చూచి వెళ్ళారు. నా [illegible] గుండెలో దాచుకున్నాను. మనము లను [illegible] వేసుకొని 'ఉప్పు ఉప్పు' అని [illegible]. లేవు అయన వచ్చేసరికి నానవ్వులుండవు కదా! పిల్లలతో [illegible] ఉండవు కదా!

ఎంతలో ఎంత మార్పు! నా సహజ లావణ్యం కూడా నశిస్తుంది... అన్నట్టు... అమ్మో! నన్ను హాస్పటల్లో వేసి ముక్కలు ముక్కలు ముక్కలుగా కోస్తారేమో! ఏ విషం తినో చచ్చానని చిత్రవధ చేస్తారేమో! నా మెదడు కావాలని నా నల్లని పెద్దతల కత్తిరించి నన్ను చూడ లేనంత భయంకరంగా చేస్తారేమో!... చచ్చిన నేను బాధపడననుకోండి. కాని అలా చిత్రవధ చేసిన తరువాత నా ఆకారం మా అమ్మా నాన్నలు చూడగలగా! నన్నెంతో ప్రేమించే మా అక్కయ్య మా బావయ్య చూడగలరా! ఏమిటో!

బ్రతకలేక చచ్చే. నాకెందుకీ గొడవ... ఈ భావాలన్నీ నాకు పిరికి మందు వేస్తున్నాయ్.

మళ్ళీ బ్రతకాలనే ఇచ్ఛ నాలో రేకెత్తిస్తున్నాయ్.. ఇంక ఆభావాలకు చోటివ్వకు..

నాధా! నేనెందుకు ఈజీవయాత్ర బాధతో ముగిస్తున్నానో తెలుసా? కేవలం బ్రతకలేకే... అమ్మాయి లక్ష్మి బయటకువెళ్లి సంపాదిస్తుంటే నలుగురూ నాలుగుమాటలంటున్నారు. నేనది సహించలేను. నేనేలేననుకోండి. మీ 'నెలజీతం' పిల్లలకు మీకుసరిపోతుందికదా! మీ రెట్టి అపవాదలూ భరించనవసరంలేదుకదా!

అంచేత నాచావుకు నేనేం విచారించటంలేదు. లోకంకూడా విచారించదు. బెంగాల్ మలబార్ రాయలసీమలలో ఎన్నిలక్షల ప్రజలు, ఆకలదప్పులకు అటమటిస్తూ, పండుటాకులలా రాలిపోయారో! వారిగురించి ఎవరు విచారిస్తున్నారు? అలాగే నాగురించి ఎవరూ విచారించనవసరంలేదు కూడా!

పేదవాళ్ళలాగ పుట్టాం; పేదవాళ్ళలాగే పెరిగాం; పేదవాళ్ళలాగే చస్తున్నాం. ధనికులకు ఈపేదప్రజలు మనుష్యుల్లాగే కనబడరు? పశువులలా కూడా కనబడరు; కేవలం పనిచేసే మిషన్లలా కనబడతారు. మిషన్లలా పనిచే పనిచేయించుకొనే ఆ అవినీతిపరులనే ప్రభుత్వం శిక్షించలేదనుకుంటా... పోనీ భగవంతుడైనా మానవులనందర్నీ ఒక్కలా చూస్తాడంటే ఆయనా చూడడు. అసలు భగవంతుడనేవాడు ఉన్నాడంటారా? ఉంటే ఆయనను చూచి, మీకలలోకొచ్చి చెబుతాగా—"

ఒక్కమాట—నాస్వార్థంకోసం చెబుతున్నా ననుకోకండే—పెళ్ళిమాత్రం మళ్ళీ దయచేసి చేసుకోకండి. నాగుండేకాదు; పిల్లల

గురించి, నేనెందుకు చెప్తున్నానో ఆపనే మీరు పెళ్ళిచేసుకొంటే జరగదు. పిల్లలకు తిండి దొరుకుతుందని చెప్తున్నా. మీరు పెళ్ళిచేసుకుంటే ఈ మాత్రం కూడా పిల్లలకు భోజనం ఉండదు. తరువాత మీ ఇష్టం ఇంక సెలవా! పిల్లలు జాగ్రత్త. పిల్లలను నేనే లోకంలో ఉన్నా చల్లని చూపుతో చూస్తూఉంటా లక్ష్మిని పెళ్ళిచేసుకోకండి) మీరు పెళ్ళిచేసు కోకండి—ఇదే నేకోరేది... సెలవా...

సెదరాలు

వి. సుబ్బమ్మ.

† † †

ఆఉత్తరం అంతా పూర్తిగా చదివి సబ్ఇన్స్పెక్టరు ఆఉత్తరం మీదే రెండు వేడి కన్నీటి బొట్లు రాల్చాడు శవాన్ని కిందకు దింప మన్నాడు. పిల్లలొచ్చి శవంమీద పడి గొల్లుమన్నారు. ఇంక పాపం! నాగన్న గోల చెప్పాలా?

కొంతసేపటికి శవాన్ని సుబ్బమ్మ అనుకున్నట్టే హాస్పత్రికి తీసుకెళ్ళారు. సుబ్బమ్మ తల్లిదండ్రులకు వైరిచ్చారు. ఆమర్నాడు గొల్లుమని గుండెలు బాదుకుంటూ తల్లిదండ్రులు వచ్చారు.

కాని సుబ్బమ్మ నెలా చూచారు? సుబ్బమ్మ అనుకున్నట్టే సుబ్బమ్మకు పోలికలేవు. తలకత్తిరించి మెదడు తీసుకున్నారు గవర్నమెంటుహాసుపత్రివారు. దానితో తలంతా తెల్లగుడ్డకట్టేశారు. ఇంక పొట్టంతా కోసివేశారు.

పసుపుకుంకుమలతో కలకలలాడే పతివ్రత సుబ్బమ్మ ముఖం ఈనాడు ఎంతభయంకరంగా ఉందో వర్ణించలేం—తల్లిదండ్రులే కన్న బిడ్డముఖం చూడలేక కుమిలి కుమిలి గొల్లుమని గుండెలు చిల్లులా

పడేటట్లువచ్చారు—ఎంతపడినా పోయిన ప్రాణం తిరిగివస్తుంది! ఎలాగైతేనేంసుబ్బమ్మ శూన్యంలో నున్నా చుట్టింది తనజీవితానికి.

† † †

సుబ్బమ్మ దినవారాలు కూయ్. నాగన్న [illegible] జెంగపడిపోయాడు. ఆఫీసుకు సెలవపెడితే అయిదురోజులకంటే ఎక్కువ నవ్వనన్నారు. పైగా "పోయిన వాళ్ళతో [illegible] పోతావా?" అని [illegible]చారతనిని. ఇవన్నీ లక్ష్మితో చెప్పాడు. లక్ష్మికి హృదయం [illegible] అయిపోయింది.

"నాన్నా! లోకం [illegible] సుఖం [illegible] ఉంటాయ్. [illegible] పోవడం ప్రాజ్ఞ [illegible] వృలు అను [illegible] చేసుకుంటం చాలా [illegible] సృష్టిలో బ్రతకడానికి అర్హతలేద'

"అమ్మా! కష్టపడినా బ్రతకలేనప్పుడేం చేస్తాం!"

"నాన్నా! గొడ్డులా కష్టపడినంత మాత్రాన్నే డబ్బురాదు. ఎలాకష్టపడితే డబ్బువస్తుందో యోచించి కష్టపడాలి."

'ఎలా చెప్పు.

'నాన్నా! మీపని మానేయండి.'

'మానేసి"

'చెప్పినట్లు చేయండి. ఎక్కడైనా నేను 50 రూపాయలప్పుతెస్తా చిన్న భోజనహోటలు' పెడదాం దాంట్లో చాలా లాభం ఉంది. పరిశుభ్రంగా [illegible]స్తారు. చక్కగా భోజనం పెడితే'

"అది మనకు తగునా తల్లీ!"

'ఏపనీ ధర్మయుక్తంగా చేస్తే తప్పులేదు.'

"భోజన హోటలా!!

హోటలే. భయపడకు. ఇవాళే నీవనికి "రిజైన్" ఇచ్చేయ్—'

లక్ష్మి ఎలాగయితే తండ్రిని ఒప్పగించి, పనిమాన్పించి, 50రూపాయిలు అప్పుచేసి కారు షెడ్డువద్ద చిన్న హోటలుపెట్టింది; చక్కని గట్టి పెరుగు; కమ్మని వెన్నకాచిన నెయ్యి; పరిశుభ్రంగా శ్రద్ధగా చేసిన కూరలు, అందరికంటే అణా ఎక్కువతో భోజనం శుచిగా వడ్డిస్తూ వచ్చింది. [illegible] పెద్దహోటల్లుమాని రావడం ప్రారంభించారు.

అలా సంవత్సరానికల్లా ఐయిదువేల రూపాయిల లాభము వచ్చింది.

దానితో [illegible] అక్క [illegible] చేర్చుకుని అని [illegible] తల్లి లేని నేటిహోటలు [illegible] ఎక్కువైంది. [illegible] నర్సయ్య, రోజుకు ఐదు [illegible] రూపాయ లాభంతో [illegible] కళకళ లాడింది. [illegible] రోజులు [illegible] లాభించింది.

† † † †

లక్ష్మి [illegible] నామధేయురాలయింది. నాగన్న పనుచు [illegible] . . . లక్ష్మి రెండుసంవత్సరాలలా పది వేలు [illegible] వెంటనే [illegible] బాల్డ్వేలో ఒక భవనం రెండువందలకు మాట్లాడి అక్కడ కాఫీ హోటలే పెట్టింది. దాని పేరు "లక్ష్మీ కేఫ్" తనచెల్లెలను తమ్ముని కాన్వెంటులో చేర్పించింది.

ఇంక ఆమెను తలెత్తి చూడగలవాడెవ్వరు. "నాన్నా! ఏమ టావ్. నీ 'నెలజీతం''తో బాధపడకుండా, స్వతంత్రించి పనిచేసుకుంటే ఎంతలాభం" అంటే నిజానికి స్వతంత్రజీవితంలోని గొప్పతనం దీంట్లో ఉంటుంది" అంటాడు సిగరెట్టు కాలుస్తూ.

ఇలాకొన్నాళ్ళయాక లక్ష్మి తన ఇష్టానుసారం ఒక ఎం. ఏ, బి. యల్‌ను ప్రేమించి పెళ్ళిచేసుకుంది. అతని పేరు ప్రసాద్. ఆనాటి "లక్ష్మీకేఫ్" అనే బోర్డు మార్చి "ప్రసాద్ కేఫ్" అని పెట్టాడు ఇంత లక్షలకధికారి కావడం సులభం అని ఎవరికి తెలియదు.

ఇంతకూ 'నెలజీతం' చాలకపోయినా అలాగే చచ్చే ముఠకి జీవాలకంటే "నెలజీతం" మానుకొని స్వతంత్రముగా లాభదాయకమైన మనోమార్గణం వెదుక్కొని ఆనందంగా జీవించే కర్మయోగులు, ఉత్తములు కదూ!

ఏమంటారు?

అటువంటి కర్మయోగులకు నా సుమనాలు.

సమాప్తం.

శ్రీనివాసప్రెస్, రాజమండ్రి ఇ. జి. 38. 5-1 46-1000

1946లో

జంపనవారి గ్రంథాలు

వెలువడినవి

1. పూజ
2. నెలజీతం
3. పెండ్లికాని పిల్ల
4. బానిసత్వం (Bondage)
5. స్వతంత్రం (Freedom)

వెలువడబోయేవి

1. దేవుడున్నాడా?
2. దేవుడు లేడనగొందా?
3. దేవునికి ఎన్నాళ్లెందుకు?

♦ ♦

4. శాస్త్రాలెందుకు?
5. ఆచారాలెందుకు?
6. కులమతాలెందుకు?

♦ ♦

7. స్త్రీ-సంఘంలో బానిసా?
8. స్త్రీ పిల్లల్ని కనే యంత్రమా
9. స్త్రీ-చదువుకో గూడదా?

♦ ♦

10. పేదవాడలు

11. కార్మికుల కష్టాలు
12. కర్షకుల నష్టాలు

♦ ♦

13. ఎమురీత
14. గుమస్తా
15. కోటి బి. ఏ లు
16. కోటివిద్యలుకూటికొరకే

♦ ♦

17. తల్లిలేని పిల్ల
18. ఎవరికివారే యమునాతీరే
19. కోటీశ్వరుడు
20. భూలోక స్వర్గం

♦ ♦

నాటి ప్రతిపుటలు —

రాజహంస బుక్ డిపో, రాజమండ్రి.

Title Printed at "RAJAHAMSA" Rjy. O.H. No. E. G. 54
—2—'46 Copies-1000